ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 18 జులై, 2026 | పేజీలు : 08

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ రీ-సర్వే




# వైద్య సేవలతో ప్రజల్లో విశ్వాసం పెంచాలి

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారీగా వచ్చే రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలు, రోగుల నమోదు ప్రక్రియ, ప్రాథమిక పరీక్షలు, కంప్యూటరైజ్డ్ రికార్డులను వైద్యాధికారి డాక్టర్ ఎన్. దీప్తిని అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తుల వివరాలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల పంపిణీ, నెలవారీ పర్యవేక్షణ, వాటి డిజిటల్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. టీబీ రోగులకు నిరంతర వైద్య సేవలు అందించి, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి, అవసరమైన అన్ని ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కాలనీలోని టీబీ బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

**అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్:** అనంతరం రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పోషకాహారం అందించాలని, కేంద్రాల్లో పరిశుభ్రత, హాజరు, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మదన్ మోహన్ రావు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఫైనాన్స్ సంస్థలు అప్రమత్తంగా వ్యవహారించాలి



### గోల్డ్‌లోన్ సంస్థలలో ఆకస్మీక తనీఖీలు

**ప్రజాపక్షం/మరిపెడ:** లోన్ కోసం వచ్చె వ్యక్తులతో ఫైనన్స్ సంస్థలు జాగ్రత్తగ వ్యవహారించాలనీ,అనూమనం ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వలనీ మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్ అన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఫైనాన్స్ సంస్థలు ముత్తూట్,ఐఐఎఫ్ఎల్,కీర్తన,శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ కార్యాలయాలు,పాన్ బ్రోకర్స్,జ్యువెలర్స్ షాప్స్ లను మరిపెడ ఎస్ఐలు గంద్రాతి సతీష్,ప్రభకర్ రెడ్డి లు ఆకస్మీకంగా సందర్శించి భద్రత ప్రమాణాలు,అలారం సిస్టం,సీసీ టీవి కవరేజ్ చెక్ చేశారు.ఈ సందర్బంగా నిర్వాహకులు మేనేజర్‌లతో మాట్లాడి వివారాలు తెలుసుకున్నారు.కరీంనగర్ పిఎమ్‌జె జ్యువెలరీ షాప్ ఇన్సిడెంట్ జరిగిన నేపద్యంలో,గోల్డ్ లోన్ కోసం వచ్చె వ్యక్తులు అనూమనస్పదంగా కనపడితే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వలనీ వారికి సూచించారు.ఈ సందర్బంగా వారి వెంట సిబ్బాంది తదితరులు ఉన్నారు.

### పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# ఎంపి కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.

జిల్లాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.



## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చాలి

**ప్రజాపక్షం/బచన్నపేట:** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు. మండలంలోని గంగాపూర్ గ్రామంలో సర్పంచ్ జిల్లెల బాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో గ్రామ పంచాయితి భవనాన్ని నిర్మించడం అభినందనీయమని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, ఉప సర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు అనసూర్య, రాధిక, కవిత, తిరుపతిరెడ్డి, భారతమ్మ, పంచాయితి కార్యదర్శి కరుణాకర్, పాల్గొన్నారు.

## గంగాపూర్ గ్రామంలో 163 సెక్షన్

**ప్రజాపక్షం/బచన్నపేట:** మండలంలోని గంగాపూర్ గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ముందస్తుగా 30 రోజుల పాటు 163 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించినట్లు తహాశిల్దార్ హసేన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రెండు వర్గాల ప్రత్యర్థుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు గుర్తించామన్నారు. ఘర్షణలు, అల్లర్లు, ఆయుధాలతో దాడులు జరిగే అవకాశం ఉన్నందున పోలీసుల సమాచారం ఆధారంగా ఈ ఆదేశాలు జారీ చేశామన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, సభలు కోర్టు ముందస్తు అనుమతులు లేకుండా నిర్వహించకూడదని, ఇతర నిబంధనలు పాటించాలన్నారు.ఈ ఉత్వర్వులు ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. జనగామలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, ధన్వంతిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో నూతన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించగా ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చామల కిరన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయంల పార్టీ కార్యక్రలాపాలకు కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు. జిల్లా కమిటితో పాటు అన్ని అనుబంధ సంఘాల మధ్య సమన్వయం చేసుకోవడానికి కార్యాలయాలు ఎంతో అవసరమన్నారు. అందరి సహకారం, సమిష్టి కృషితో జనగామలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తమకు అప్పగించిన బాధ్యతల్ని తప్పక చేరవేర్చాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు ధన్వంతి మాట్లాడుతూ జనగామలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. వ్యక్తుల మధ్య ఎన్ని పొరపొచ్చాలు ఉన్నా అందరం కలిసి పార్టీ కోసం సమన్వయంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, కంచె రాములు, గుడి వంశీధర్‌రెడ్డి, ప్రవీన్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదు




**ప్రజాపక్షం/కమలాపూర్:** వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని వైద్యాధికారి డాక్టర్ బి. దుర్గా ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. రాష్ట్రీయ బాల స్వస్ట్ కార్యక్రమంలో భాగంగా మహాత్మ జ్యోతిభాపూలే బాలుర పాఠశాలలో వైద్య శిబిరాన్ని డాక్టర్ బి. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. పరిసర ప్రాంతాలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. లేకుంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బయట నుండి రాగానే లేదా ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బుతో కడుక్కోవాలని, ఎల్లప్పుడు తాజా వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం సురక్షితం అని, ఒకవేళ జ్వరం, దగ్గు, అలసట లేదా ఛాతి నొప్పి వంటి లక్షణాలు రెండు రోజులకు మించి కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని భోజనశాలను, వంట సరుకులు నిల్వలను పరిశీలించారు. పాఠశాల డైనింగ్ హాల్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను పరిశీలించి పాఠశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. కవిత, ఫార్మసి ఆఫీసర్ దినేష్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ జె. దీప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సర్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58, 59, 60 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ బీఎల్‌ఏలతో సమీక్షా సమావేశాన్ని శ్రీనగర్ కాలనీ పాపులర్ గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీ వరకు పొడగించిందని, ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఎల్‌ఏలకు సూచించారు. సర్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియమించిన బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేస్తున్నారని అన్నారు. పలువురు ఓటర్లు ఎన్యూమరేషన్ ఫామ్స్ పూర్తి చేయడంలో ఇబ్బందులు పడుతున్నారని వారికి సాయంగా గులాబీ శ్రేణులు పని చేయాలని కోరారు. ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకున్న ఓటర్లు సంబంధిత బీఎల్వోలకు వివరాలు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫామ్స్ తిరిగి ఇచ్చేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి, చనిపోయిన వారి ఓట్ల సమాచారాన్ని బీఎల్వోలకు అందించాలని సూచించారు. తప్పులు, అవకతకలు లేని ఓటర్ లిస్ట్ తయారీలో కీలకంగా మారే సర్ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయం కేంద్రంగా సర్ హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసి, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు, సమాచారం అవసరం ఉన్నా సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో 58, 59, 60 డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

## సాగునీరు అందించకపోతే రైతులకోసం పాదయాత్ర చేస్తా

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఆగస్టు నెలలో లిఫ్టుల ద్వారా సాగునీరు అందించకపోతే రైతుల కోసం తాను పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే డా. టి రాజయ్య హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమంలో పాల్గొని రాజయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బీఎల్వోలకు పని ఒత్తిడి కారణంగానే నమోదు కార్యక్రమం పెంచడం జరిగిందన్నారు. కాంగ్రెస్ రాక్షస పాలన చేస్తుందని, కన్నెపల్లి వద్ద నీటిని విడుదల చేయాలంటే చేయకుండా చంద్రబాబుకు తొత్తుగా మారి రేవంత్‌రెడ్డి, గోదావరి జలాలను ఆంధ్రకు దారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నాడని దుయ్యబట్టారు.

కడియం శ్రీహరి దేవాదులకు శనీశ్వరుడని, బీఆర్ఎస్ పార్టీకి కడియం శ్రీహరి అన్యాయం చేశాడన్నారు. ఫ్లెక్సీకి పరిమితమైన రూ.1400 కోట్ల అభివృద్ధి టాల్ లీడర అని చెప్పుకోవడం కాదు ఇరిగేషన్‌లో మిగిలిన రెండు లిఫ్టుల ద్వారా ఆగష్టులోపు పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని లేదంటే అక్టోబర్‌లో తాను పాదయాత్ర చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## మున్సిపాల్టీకి ఆదాయాన్ని పెంచుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ:** మున్సిపాల్టీ ఆదాయాన్ని పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు, పారిశుధ్యం, తాగునీటి నిర్వాహణ, పట్టణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శుక్రవారం కల్టెరేట్‌లో స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీపై ఛైర్మన్ తాటికొండ విజయ్‌కుమార్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్ మాట్లాడుతూ పారిశుధ్యం, జనన, మరణాలతో పాటు వివిధ అభివృద్ధి పనులు, బిల్డింగ్ అనుమతులు, ఆస్తి వాణిజ్య పన్నుల వసూళ్లు, ఎల్ఆర్ఎస్ తదితర వివరాలకు సంబంధించి పూర్తి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగం తమ బాధ్యతలను సమన్వయంతో నిర్వహించి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆస్తి పన్ను వసూళ్లు మరింతగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఖాళీగా ఉన్న మున్సిపల్ దుఖానాలను బహిరంగ వేలం ద్వారా కేటాయించి ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. వీధి కుక్కలు, పందుల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. 15 రోజుల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయాలని ఆదేశించారు. ఛైర్మన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రధాన రహాదారులు, అలాగే వార్డుల్లో స్వీపింగ్ కార్యక్రమాలను సరైన సమయంలో నిర్వయించాలన్నారు. ఆస్తి పన్ను ట్రేడ్ లైసెన్స్, మసూలు, చేసే అంశంలో ప్రభులత్వ నయమనిబంధనల తప్పనిసరిగా పాటించాలని నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రాధాకృష్ణ, మేనేజర్ సత్యనారాయణ, పట్టణ ప్రణాళిక అధికారి సుష్మా,ఇంజనీరింగ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం అధ్యక్షులను సన్మానించిన ప్రణవ్

**ప్రజాపక్షం/కమలాపూర్:** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఇటీవల నూతనంగా ఎన్నికైన మండలంలోని కమలాపూర్, మర్రిపల్లిగూడెం, గోపాల్‌పూర్ చేనేత సహకార సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైన బైరి జనార్ధన్, పోరండ్ల రమేష్, మామిడాల రమేష్ మర్యాదపూర్వకంగా వొడితల ప్రణవ్ బాబు ని కలవగా, సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను సన్మానించారు. చేనేత సంఘాలకు, కార్మికులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని ప్రణవ్ బాబు భరోసా ఇచ్చారు. చేనేత సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని పాలకవర్గానికి సూచించారు. పద్మశాలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ అన్ని రంగాలలో రాణించేందుకు ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవందర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివ శంకర్, క్యాతం రవీందర్, మెండు రాంబాబు, చేరాల వెంకట్రాజం, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి సిపిఐ వినతి

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లాలోని ధర్మసాగర్ మండలంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు నిర్మించుకుని సుమారు 20 సంవత్సరాలుగా నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు భూ పట్టాలు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించిన నేపథ్యంలో, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు మండల తహసీల్దార్ (ఎంఆర్వో)ను కలిసి గుడిసెవాసుల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. తహాశీల్దారును కలిసిన వారిలో కొమురయ్య, సారయ్య తదితరులు ఉన్నారు.

## పంట మార్పిడి, పామాయిల్ సాగుపై అవగాహన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** మండలం లోని నర్సాపూర్ గ్రామ రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో పంట మార్పిడి, పామాయిల్ సాగు పై రైతులకు అవగాహన తో పాటు శిక్షణ కార్యక్రమం, సమగ్ర ఎరువులు యజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం శైలజ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి , వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ విశ్వతేజ హాజరై మాట్లాడుతూ అధిక ఎరువుల వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని చీడ పిడాలు అసిస్తాయని, పచ్చిరొట్ట ఎరువులు వాడలని సూచించారు. వివిధ చీడ పీడల గురించి తెలుపుతూ పంట మార్పిడి వల్ల వచ్చే ప్రయోజనాలను తెలిపారు. ప్రకృతి వ్యవసాయం సాగు చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో శ్రీకాంత్, ఉప సర్పంచ్ నరేష్, ఆత్మ డైరెక్టర్ సమ్మయ్య, ప్రభాకర్, రైతులు, రాజిరెడ్డి, సమ్మారావు , అశోక్ , రవి, ఓదేలు, లక్ష్మి , రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌లో ఉచిత పుస్తకాలు పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమడూర్ బీసీ బాలుర హాస్టల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి లక్ష్మి నరసింహరావు, సర్పంచ్ జోగేశ్వర్, వార్డెన్ పూర్ణచందర్, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని, చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిత కార్యక్రమం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో 320 ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి ఆదేశానుసారం పర్యావరణంలో భాగంగా జఫర్‌గడ్ అంగడిలో ప్లాస్టిక్ నిషేధిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులు అంగడిలో కొనుగోలు చేసుకునే వినియోగదారులకు ప్లాస్టిక్ వాడకం అంతమొందించాలని ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ వ్యాధులు, ఇతరత్రా వ్యాధులను దూరం చేయడానికి ప్లాస్టిక్ వాడకుండా గోనె సంచులను వాడాలని అవగాహన కల్పిస్తూ జ్యూట్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యుగందర్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సంతోష్ కుమార్, వినియోగదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/కాళేశ్వరం: మహాదేవపూర మండలం లోని మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాల యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని పరి శీలించారు.శిబిరంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామస్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిస రాల పరిశుభ్రత పాటించడం,దోమల నివారణ చర్యలు తీసుకోవడం,జ్వరం లేదా ఇతర ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే సమీపం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించా లని ఈ సందర్భంగా సర్పంచ్ సరిత గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది,ఎఎన్ఎమ్ విజయ,ఆశా వర్కర్ స్వరూప,అంగన్‌వాడి టీచర్ శ్రీకళ తదితర గ్రామ స్తులు పాల్గొన్నారు.

## పేరూరు పిహెచ్‌సిలో డిప్యూ టి డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డా॥ క్రాంతి కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా చెరుకూరు ఉప ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, తల్లి శిశు సంక్షేమ సేవలు, రికార్డుల నిర్వహణను పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనం తరం పేరూరు పీహెచ్‌సీలో వైద్య సేవలు, మందుల నిల్వలు, పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌక ర్యాలను తనిఖీ చేశారు. అలాగే రోగులను పరీక్షిం చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిం చేందుకు ప్రతి ఆరోగ్య కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రికార్డులను ఎప్పటి కప్పుడు నవీకరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో హెచ్ఈఓ, ఎస్‌యూఓ నరసింహారావు, వేణుగోపాలకృష్ణ, ఆశా కార్యకర్తలు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపిడిఓ కృపాకర్

ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలంలో ఎంపీడీవో కృపాకర్ పలు గ్రామాల్లో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి అభివృద్ధి పను లను పరిశీలించారు. పెద్దగొల్లగూడెం, చెరుకూరు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.అలాగే కొంగల గ్రామపంచా యతీ పరిధిలోని జగన్నాధపురంలో గ్రామీణ సంఘం వివో భవన నిర్మాణానికి చేపట్టిన మార్కిం గ్ ను పరిశీలించారు. అనంతరం చెరుకూరులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను తనిఖీ చేసి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేలా అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎంపీడీవో కృపాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సత్యేంద్ర సెక్రటరీ లు రేఖ, పాష అంగన్వాడీ టీచర్స్ ఉన్నారు.

## కాకతీయ యూనివర్సిటీని రాజకీయ వేదికగా మార్చొద్దు



ప్రజాపక్షం/హనుమకొండ : కాకతీయ యూనివర్సి టీని రాజకీయాలకు అడ్డాగా మార్చకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను రెచ్చగొట్టి యూనివర్సిటీ అభివృద్ధిని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని రాజేం దర్ రెడ్డి మీడియా తో మాట్లాడారు. కాకతీయ యూని వర్సిటీలో నెలకొన్న సమస్యలపై గతంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కలిసి పలుమార్లు సమీక్షలు నిర్వహించి, సమగ్ర డీపీఆర్ రూపొందించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దొంగ దీక్షలు, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందిన వారే ఇప్పుడు అభివృద్ధి పేరుతో మళ్లీ అడ్డంకులు సృష్టి స్తున్నారని ఆరోపించారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై మాత్రమే ఎందుకు వ్యతిరే- కత..?:** ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటును కొందరు కావా లనే వివాదాస్పదం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు వివ రించేందుకు ప్రయత్నించినా, రెండు మూడు విద్యార్థి సంఘాలు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టించాయని విమర్శించారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) ఆమోదం పొందిన తర్వాత కూడా అభివృద్ధి పనులను ఎందుకు అడ్డుకున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. యూనివర్సి టీలో మెస్ అక్రమాలపై కమిటీ వేసినా ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. ఇటీవలే జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పుల్ల శ్రీని వాస్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పెద్దమల్ల శ్రీనివాస్ ను ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు భాగస్వాములుకండి

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు శుక్రవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ బద్రు నాయక్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శు సమావేశ మయ్యారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ, మండలంలో గ్రామ పంచాయతీ లలో సర్పంచ్ లు లేక గ్రామాల అభివృద్ధి కి పంచాయతీ కార్యదర్శి లు వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామంలో ఉండే అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమన్వయంతో పనిచేస్తే సమస్యలకు పరిష్కారం అవు తాయని సూచించారు. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేకపో వడం వలన గ్రామాభివృద్ధికి కొంత మేర ఆటంకం ఎదురవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న సమ స్యలను పరిష్కరించడానికి అధికారులు స్థానికంగా పర్యటించి అత్యవసరమైన పనులను గుర్తించాలని దీని కోసం అధికారులు ప్రజలతో పాటు స్థానిక రాజకీయ నాయకులతో సమన్వయంతో పని చేయాల్సిన అవ సరం ఉందన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభ మైన నేపథ్యంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో మురుగు నీరు నిల్వ కాకుండా కాలువలను శుభ్రపర చడం దృష్టి పెట్టాలని, అలాగే తాగునీటి పరిశుభ్రత పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దోమల నివారణ కోసం ఫాగింగ్, బ్లీచింగ్ కార్యక్రమా లను సకాలంలో నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యానయ్య, వీబిజి రామ్ జి, ఏపీఓ అంకూస్, ఎంపిఓ గ్రామ పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (దేవా) జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీని వాస్ మాట్లాడుతూ ఈ నెల 19న ఆది వారం హైదరాబాదు నందు సంఘం ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ, ఆత్మీయ సమ్మేళనానికి ములుగు జిల్లా నుండీ అధిక సంఖ్యలో దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయుటకు అందరూ కదిలి హైదరా బాద్ కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశం 19న ఆదివారం నందు ప్రకాశం ఆడిటోరియంలో జరుగుతుంది అని తెలిపారు. దీనికి పెద్ద ఎత్తున హాజరై దివ్యాంగుల ఐక్యతను ప్రభుత్వానికి సమాజా నికి చాటి చెప్పాల్సిన అవసరాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా దేవా ప్రధాన కార్యదర్శి పంచ కప్పు శ్రీనివాస్, కోశాధికారి తీగల రజిత, సభ్యులు వెంకట నరేష్, సిహెచ్ లక్ష్మయ్య, పటాన్ అస్మా బేగం, వెల్లికట్టి వెంకటేశ్వర్లు, రఘు నాయక్, వంశీకృష్ణ, కొంపల్లి జమున, రంగు భాగ్యలక్ష్మి నారాయణరెడ్డి, బానోతు శ్రీనివాస్ నాయక్, బానోత్ బాలాజీ పాల్గొన్నారు.

## వన సమాఖ్య సంస్థకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారం

ప్రజాపక్షం/గోవిందరావుపేట: ములుగు జిల్లా గోవిం దరావుపేట తాడ్వాయి వెంకటాపురం మండలాల్లో గిరి జన రైతులకు ఉపయోగం లేకుండా ఉన్న పోడు భూములు ప్రభుత్వం ద్వారా పొందిన భూములకు నీటి వసతులు లేక సాగుకు అనుకూలంగా లేని భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు నాబార్డ్ సహకారంతో వనసమాఖ్య సంస్థ మాతోట డబ్ల్యూఏడిఐ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆసక్తి గల గిరిజన రైతులను ఎంపిక చేసి గోవిందరావు పేట మండలంలో 500మంది రైతులకు 500ఎకరాల్లో తాడ్వాయి మండలంలో 450మంది రైతులకు 450ఎక రాల్లో వెంకటాపురం మండలంలో 450మంది రైతు లకు 450ఎరాల్లో మొత్తం 1400మంది రైతులకు 1400ఎకరాల్లో మామిడి జామ తదితర పండ్ల తోట లను అభివృద్ధి చేయడమైనది. వాటర్ రిసోర్స్ డెవలప్ మెంట్ కార్యక్రమంలో భాగంగా ప్రతి 10ఎకరాలకు ఒక బోరు బావి విద్యుత్ మోటారు విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్ పంపు సెట్లు, అలాగే ప్రతి ఎకరానికి ఒక నీటి తొట్టి నిర్మించి రైతులకు సాగు నీటి సౌకర్యాన్ని కల్పించడమైనది. అదేవిధంగా భూమి లేని నిరు పేదలు ఒంటరి మహిళల జీవనోపాధి మెరుగు పరిచేందుకు 150మంది గిరిజన కుటుంబాలకు కిరాణం కూరగాయల దుకాణాలు టైలరింగ్ లేడీస్ ఎంపోరియం పాడి పశువులు మేకలు గొర్రెలు జిరాక్స్ కేంద్రాలు పిండి మిల్లు మినీ రైస్ మిల్లు వంటి జీవనో పాధి యూనిట్లను అందించడమైనది మహిళల సాధికా రతకు ప్రాధాన్యతనిస్తూ 120మంది మహిళలకు తేనేటీ గల పెంపకంపై శిక్షణ ఇచ్చి తేనె పెట్టెలను పంపిణీ చేశారు.

ఈ అవార్డు గిరిజన రైతుల జీవనోపాధి అభివృద్ధి స్థిర మైన వ్యవసాయ విధానాల ప్రోత్సాహం పండ్ల తోటల అభివృద్ధిలో వనసమాఖ్య సంస్థ చేసిన విశేష కృషికి గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉందని వనస మాఖ్య సీఈఓ డి శ్రీనివాసులు తెలిపారు ఈ సంద ర్భంగా వనసమాఖ్యకు సహకారం అందించిన నాబా ర్డుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## 'నేడు' మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు నెంబర్లు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా

ప్రజాపక్షం/జనగామ: మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వయించనున్నట్లు సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ తెలిపారు. శుక్రవారం పట్టణ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అధి కారంలో ఉండగా 2012—13వ సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి కేటాయించిందన్నారు. అనేక మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, కొందరు రేకుల షెడ్లు వేసుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇచ్చి పేదల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ముషిపట్ల జయ, ఎర్ర రజిత, వరలక్ష్మి, రేణుక, పద్మ, బండ సౌందర్య, కొమ్మగళ్ల మణి, సిలువేరి ఉపేందర్, సుధాకర్, అండాలు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. శుక్రవారం నీట్ పేపర్ లీక్, ఎన్టీఏ అవకతవకలు, విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూపార్క్ వద్ద ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ కుంభకోణంతో లక్ష లాది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని, ఎన్టీఏ పూర్తిగా వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. విద్యను వ్యాపారం చేసి, కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎస్ ఎఫ్ఐ ఎన్నటికీ సహించదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదల లవకుమార్, దాసగాని సుమ, జిల్లా ఉపాధ్యక్షులు సాత్విక్ రెడ్డి, జిల్లా సహాయ కారయదర్శి జగన్, మురళి, మానస, రమేష్, సంతోష్, నిఖిల్, పాల్గొన్నారు.

## నర్సింగాపురంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు.ఈ దాడులలో నలు గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అరెస్టయిన వారిలో దండెపల్లి సోమయ్య, గోపాల్‌దాస్ మురళీధర్, పనస బిక్షం, పనస రమేష్ న్నారు. వారి వద్ద నుంచి రూ.7650 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, మూడు మోటార్ బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. మండల పరిధిలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థి తులలోను ఉపేక్షించబోమని, పేకాట నిర్వహించే వారిపై, పాల్గొనే వారిపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు.

## పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు చిట్యాల సోమన్న, సోమసత్యం అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో పోస్టుమార్టం గది లక్షలు వెచ్చించి నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా వినియోగంలోకి తేవడం లేదన్నారు. వెంటనే ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, ఇంద్రారెడ్డి, మల్లేష్ రాజ్, హేమలత, అంజమ్మ, బిక్షపతి, పాల్గొన్నారు.

## 'సర్' కార్యక్రమంలో తీగల దయాకర్ గౌడ్

ప్రజాపక్షం/దేవరుప్పుల: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదే శానుసారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయా కర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, ప్రజలతో కలిసి స్వయంగా ఎస్ఐఆర్ ఫారాలను నింపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు బిక్షపతి, అశోక్‌రెడ్డి, సోమశేఖర్, మధు, పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని సన్నూరు గ్రామంలో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లుమినీస్ హాస్పటల్ సహకారంతో శుక్రవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చినపాక రంజిత రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత రాంబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బాలవికాస సేవ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి బృందం డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన, కృష్ణవేణి, ప్రసన్న, రాజేష్, బిక్షపతి, ఉప సర్పంచ్ సిహెచ్ కరుణాకర్, పాల్గొన్నారు.

## నీట్ రీ పరీక్షలో ర్యాంక్ సాధించిన అన్న చెల్లెలు

ప్రజాపక్షం/గణపురం: గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన నడిగోటి వినేష్ కుమార్, నడిగోటి సాత్వికకు నీట్ రీ పరీక్షల్లో ర్యాంక్‌లు సాధించారు. శుక్రవారం నీట్ రీ పరీక్షకు ఫలితాలు విడుదల చేయగా అన్న చెల్లెలు క్వాలిఫైడ్ అయ్యారు. నగరం పల్లి గ్రామానికి చెందిన నడిగోటి రాములు సౌజన్యల కుమారుడు నడిగోటి వినేష్ కుమార్‌కు 447 ర్యాంక్, నడిగోటి సాత్వికకు 401 ర్యాంక్ సాధించారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.

## తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాపక్షం/నెక్కొండ: తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేసి, అమరవీరుల ఆశయాల సాధనకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉద్యమకారులు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక భవన్‌లో నిర్వహించిన తొలిదశ, మలిదశ ఉద్యమకారుల సమీక్ష సమావేశంలో పలువురు ఉద్యమ నాయకులు పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమ లక్ష్యాల పరిరక్షణపై చర్చించారు. అనంతరం ఎంఎల్‌సి పింగిళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌సి మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చల్లా చెన్నకేశవ రెడ్డి, చల్ల కిషన్‌రెడ్డి, ఎల్లారావు, మలిదశ ఉద్యమకారులు, ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాకయ్యతో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధిలో రహదారుల అభివృద్ధి కీలకం

ప్రజాపక్షం/మరిపెడ: గ్రామాభివృద్ధిలో రహదారుల అభివృద్ధి అనేది అత్యంత కీలకం అని గాలివారిగూడెం గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం గ్రామ పరిధిలోని టీలావత్ తండలో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో గ్రామభివృద్ధికి అధికనిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఉపసర్పంచ్ బల్గం ఎల్లయ్య,గ్రామ కార్యదర్శి, ఎల్లబోయిన సోమయ్య, వార్డు సభ్యులు, తండవాసులు, సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## బికెఎమ్‌యు కార్యకర్తలపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం

బికెఎమ్‌యు జాతీయ సమితి సభ్యుడు తాటి వెంకటేశ్వర్లు





ప్రజాపక్షం/గార్ల : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని దర్నా చేస్తున్న బికెఎమ్‌యు కార్యకర్తలపై పంజాబ్ పోలీసులు లాఠీ చార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు, వారిపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని బికెఎమ్‌యు జాతీయ సమితి సభ్యుడు తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అధ్యక్షతన శుక్రవారం జరిగిన బికెఎమ్‌యు గార్ల మండల సమితి తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ విబిజి రాంజీ చట్టం రద్దు చేయలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను కొనసాగించాలని, నేషనల్ మోబైల్ మానటరింగ్ సిస్టం రద్దు చేయాలని రోజువారి వేతనం 700 రూపాలను ఇవ్వాలని సంవత్సరానికి 200 పని రోజులు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల బతుకుదెరువు ఆధారమైన ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోడానికి అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. పని ప్రదేశంలో నేషనల్ మొబైల్ మానటరింగ్ సిస్టం (ఎన్ఎమ్ఎమ్ఎస్) యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ఫోటోలతో కూడిన ఆన్‌లైన్ హాజరు చేయడం వల్ల సిగ్నల్ సమస్యల వలన అది తమ వేతనాలపై ప్రభావం చూపుతుందని కార్మికులు దీనిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మమబుబాబాద్ జిల్లా అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్, భూక్య హరి నాయక్,వెంటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు శివాలయ అభివృద్ధికి రూ 50 లక్షల మంజూరు




ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ప్రముఖ శివాలయ అభివృద్ధికి ఎండోమెంట్ శాఖ ద్వారా రూ 50 లక్షల నిధులు మంజూరు కావడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని దీంతో ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని వారు తెలిపారు. ఈసందర్బంగా బిజెపి రాష్ట్ర జిల్లా మండల నాయకలు పార్టీ శ్రేణులు శివాలయాన్ని సందర్శించి స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన జాటోత్ హుస్సేన్ నాయక్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాయకలు మాట్లాడుతూ మంజూరైన రూ 50లక్షల నిధులతో ఆలయంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడి భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా ఆలయ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సహకారం అందించాలని ప్రభుత్వానికి కోరారు.గూడూరులోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి కూడా ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించడం మరో శుభపరిణామమని నాయకలు పెర్కోన్నారు. ఈసర్వేతో ఆలయ అభివృద్ధి పనులకు మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపి మండల జిల్లా నాయకులు రసమల్ల వెంకన్న చిల్పూరి వెంకన్న రాంబాబు నాయక్ మెరుగు మల్లయ్య గౌడ్ చిల్పూరి శ్రీశైలం మోతిలాల్ సుదాకర్ నాగరాజు అనిల్ శ్రీనువాస్ వినోద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తడి–పొడి చెత్తను వేర్వేరుగా అందించి నగర పరిశుభ్రతకు సహకరించాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ పరిధిలోని 24వ డివిజన్‌లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కాకతీయ థియేటర్, చమన్, బట్టల బజార్, ఫైఓవర్ బ్రిడ్జి, జ్యోతి కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పారిశుధ్యంపై వారి అభిప్రాయాలను తెలుసుకొని, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణకు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి స్వచ్ఛ ఆటోలు వచ్చినప్పుడు అందించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, నగరాన్ని స్వచ్ఛంగా ఉంచే లక్ష్యంతో కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం బట్టల బజార్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన సి అండ్ డి వ్యర్థాలను గమనించిన కమిషనర్, వాటిని తక్షణమే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు నిర్దేశిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు సమర్థవంతంగా నిర్వహించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఈ రంగారావు, శానిటరీ సూపర్‌వైజర్ గోల్కొండ శ్రీను, పారిశుధ్య జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం



ప్రజాపక్షం/గూడూరు: ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గూడూరు కేంద్రంలోని 23 వ పోలింగ్ బూత్ వద్ద నిర్వహిస్తున్న ఓటు నయోదు వెరిఫికేషన్ ప్రక్రియను గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్ బిఎల్ఏ ఎద్ల దిలీప్ రెడ్డితో కలిసి జరుగుతున్న నమోదు ధృవీరణ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితా కచ్చితంగా పారదర్శకంగా రూపొందేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు బీఎల్ఏలు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా తుది జాబితా సిద్ధం కావాలంటే ప్రతి ఓటరు తన బాధ్యతగా వివరాల పరిశీలనలో భాగస్వామి కావాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి రూపురెడ్డి వెంకటరెడ్డి పంజరబోయిన శ్రీను సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం కృషి మెడికల్ స్టోర్ ఆసుపత్రి ప్రారంభించిన సర్పంచ్ సునీత



ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంనంలోని నూతనంగా ఏర్పాటు చేసిన స్వయంకృషి మెడికల్ స్టోర్ మరియు నలమస వెంకటేశ్వర్లు ఆసుపత్రిని శుక్రవారం గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ప్రారంభించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు.గ్రామస్థులకు సమయానుకూలంగా వైద్య సేవలు అందించి ప్రజారోగ్య పరిరక్షణకు ఈ ఆసుపత్రి మెడికల్ స్టోర్ ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గుండెబోయిన మల్లేష్ మాదవ్ ఎదునూరి వెంకన్న కిషన్ బాలయ్య రాజేష్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

ప్రజాపక్షం/జనగామ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన 5756 ఇళ్లలో ఇప్పటి వరకు 2323 పూర్తి కాగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. త్వరిత తగిన లబ్ధిదారులు పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రెండో విడతలో ఇళ్ల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి మాతృనాయక్, ఎఇలు పాల్గొన్నారు.

## గార్లకుంట వరకు స్టామ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి చేయాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: హైదరాబాద్ రోడ్డులో నిర్మిస్తున్న స్టామ్ వాటర్ డ్రైన్ పనులను గార్లకుంట వరకు కొనసాగించి అదనంగా 700 మీటర్ల డ్రైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో బాలాజీ నగర్, జ్యోతి నగర్, సెయింట్ మేరీస్ స్కూల్ పరిసరాలు ప్రతి వర్షాకాలంలో జలమయం అవుతున్నాయని, ప్రస్తుతం పనులు ఎల్లమ్మగుడి వద్ద ఆగిపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గార్లకుంట వరకు డ్రైన్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## ఫన్సింగ్ జాలి దొంగలను కాపాడేందుకు అధికార పార్టీ యత్నాలు

ప్రజాపక్షం/మంగపేట : మండలంలోని మల్లూరు పల్లె ప్రకృతి వనానికి ఏర్పాటుచేసిన ఇనుప జాలి మాయమైన విషయం విలిసిందే. జాలి మాయమైన విషయంపై పంచాయతీ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు విచారణ చేపట్టడంతో గ్రామంలోని కొందరు వ్యక్తులు ఇనుప జాలిని మాయం చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందోనని తేలు కుట్టిన దొంగల కేసు నుంచి భయట పడేందుకు అధికార పార్టీ నాయకులను ఆశ్రయించినట్లు సమాచారం. జాలిని తిరిగి తెచ్చి ఇస్తామని తమపై కేసుల్లో కాకుండా ఉండేందుకు ఏదైనా ఖర్చు అయితే తామే భరిస్తామని తమపై కేసులు కాకుండా చూడాలని ప్రాదేయపడినట్లు సమాచారం విషయం గ్రామ ప్రజలకు తెలియడంతో ఈరోజు ఫన్సింగ్ మాయం చేసిన విషయం ముందు ముందు మరి ఏదైనా చేస్తారని వారిని వదిలేస్తే భయమే లేకుండా పోతుందని వారిపై కేసు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఫన్సింగ్ మాయం చేయడంలో వారికి సహకరించిన కొందరు వ్యక్తులు కూడా ఉన్నారని వారిని గుర్తించి వారు ఎంతటి వారైనా వారిపై కూడా కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్ర సీఈఓ పటాన్ చెరులో పర్యటన

## ఓటర్ నమోదు సార్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశాలు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఈ.ఆర్.ఓ తహసీల్దార్లు , స్థానిక అధికారుల సమక్షంలో పోలింగ్ బూత్‌లపై సమగ్ర పరిశీలన బి.ఎల్.ఓలు ,సూపర్వైజరుల పనితీరుపై ప్రశంస పటాన్చెరు శుక్రవారం (17072026) రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికార (సీ.ఈ.ఓ) తెలంగాణ ఈ రోజు పటాన్చెరు నియోజవర్గ పర్యటనను నిర్వహించారు. ఈ పర్యటలో జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల అధికారి సంగారెడ్డి పటాన్చెరు నియోజవర్గ ఓటరు నమోదు అధికారి ,తహసీల్దార్ అమీన్పూర్ డిప్యూటీ కమీషనర్ ,సీఎంసీఅమీన్పూర్ ,పటాన్‌చెరు, డిఎల్‌ఎంటి అమరేందర్ రెడ్డి సీఈఓ తో కలిసి పాల్గొన్నారు. సీఈఓ పర్యటనలో అమీన్పూర్ ఏరియాలోని సుల్తాన్పూర్ ,ఐలాపూర్ , గ్రామాల్లోని పోలింగ్ బూత్ లను పరిశీలించి పటాన్చెరుకు సంబందించిన పాత జిహెచ్ఎంసి ప్రాంతం పోస్ట్ ఆఫీస్ సమీప భగత్ నగర్ గల్లి పోలింగ్: బూత్ ,ముత్తంగి గ్రామంలోని ఒక పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. బూత్ ల భవన



నిర్మాణం, సరఫరా సామాగ్రి సురక్షా ఏర్పాటు ,సామాన్య ఓట్లసదుపాయం సమీక్షణకు ముఖ్యంగ ప్రాధాన్యమివ్వబడింది. సమావేశంలో ఇటీవల వ్యాక్సినేషన్ తేది వలన పెంచిన గడువును దృష్టిలో ఉంచుకొని సార్ (శిక్షేత్రత ఇన్క్వైర్ రిజిస్టర్స్) ప్రక్రియను వేగవంతం చేసి గడువు లోపుపూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. అంతేకాకుండా బి.ఎన్.ఓలు సూపర్వైజర్లు ,స్థానిక సహాయ ఓటరు నమోదు అధికారులు ,ఓటర్ల నమోదు అధికారి గార్ల పనితీరును స్థల పరిశీలన ద్వారా గౌరవించారు. తాము చూపిస్తున్న సమగ్ర కృషిని కొనాగించాలని సూచించారు.

**సీఈఓ సమావేశంలో సూచించిన ముఖ్యాంశాలు**

సార్ ప్రక్రియలో అనవసర ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి , మారిన వివరాలపై వేగవంతమైన సరిదిద్దల అవసరం బూత్ స్థాయిలో సరిపడే సామాగ్రి సురక్షా ఏర్పాట్లు తీర్చిదిద్దాలి , బిఎల్ఓలు సూపర్వైజర్లు మంచి పనితీరు చూపటానికి మరింత ప్రోత్సాహం కల్పంచాలి , ప్రజా ఆందోళనలను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యతలుంటాయని హెచ్చరించారు.

**జిల్లా కలెక్టర్, స్థానిక బాధ్యుల స్పందన:**

జిల్లా కలెక్టర్ ,ఇతర అధికారులు సీఈఓ సూచలనను అమలులోకి తేవడానికి సన్నద్ధతను వ్యక్తం చేశారు. వర్గాలచే చేపట్టిన పనితీరుపై సానుకూల వ్యాఖ్యలు వ్యక్తగా చేసిన సీఈఓ ఆ చర్యలు ఉద్యమంతో కొనసాగితే మంచి ఫలితాలు వచ్చే అవకాశమే ఉన్నట్లు వాఖ్యానించారు. పరిపాలన స్థానిక సంస్థలు ఎన్నికల అధికారుల సమన్వయంతో సార్ ప్రక్రియ ను సమయానికి పూర్తి చేయడం ద్వారా ఎన్నికల యంత్రాంగాన్ని మరింత పారదర్శకతతో నిర్వహించేందుకు లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. పార్టీ ,ప్రజాప్రతినిధుల అవసరాలపైనే కాకుండా పురోగతి ,భద్రత ,లాజిస్టిక్స్ అన్ని అంశాల్లో సక్రమ చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించనున్నారు.

## సంక్షేమానికి కట్టుబడి ఉన్న బిజెపి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భారతీయ జనతా పార్టీ బహుజనుల సంక్షేమం కోసం రాష్ట్ర పార్టీలో పదవులకు ప్రాధాన్యమిస్తున్నట్లు బీజేపి నాయకులు దొంగరి మహేందర్, బీజేపి మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ అన్నారు. శుక్రవారం బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నూతనంగా నియమించబడిన శివరాజ్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులకు జనగామ జిల్లాలో బీజేపి పార్టీ ప్రాతినిధ్యం ఇస్తుందని దానిలో భాగంగానే యాదవ కులస్థుడైన శివరాజ్‌కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఈ అవకాశం దొరికిందని ఇటువంటి అవకాశం కేవలం బాజాపాతోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యుగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/మరిపెడ:** మహబుబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుధీర్ఘకాలం వైద్యా సేవలు అందించి బదిలీపై వెళుతున్నా వైద్యా సిబ్బంది కి ఘన సన్మానం లభించింది. మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పలు విభాగాలలో సుదీర్ఘకాలం పని చేసి బదిలిపై వెళుతున్నా సిబ్బందిని డిఎమ్‌హెచ్‌ఓ భుక్య రవి రాథోడ్, డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ సుధీర్ రెడ్డి, పిహెచ్‌సి వైద్యులు గుగులోతు రవి నాయక్ లు శాలువాలతో, పూలామాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మట్లాడుతూ బదిలిపై వెళుతున్న సిబ్బంది ఇన్ని సం.లుగా ప్రజలకు వైద్యా సేవలు అందిస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను అంకిత భావంతో పని చేసి విజయవంతం చేశారనీ వారి సేవాలను కొనియాడారు. బదిలి అయిన వారిలో 32 సం. లుగా పని చేసిన బి.విజయకుమారి, 31సం.లు పని చేసిన సిహెచ్ సరళ, మెహినమ్మ(30సం.లు),వెంకటేశ్వర్లు(28సం.లు), చంద్రకళ(18సం.లు), ఎబిటి సుందరి(18సం.లు), నర్సుబాయ్(18సం.లు), ఆర్ పద్మ(16సం.లు), ఫీరోజ్(10సం.లు), ఎస్ రవిచంద్ర(4సం.లు), సాయిశ్రీ(4సం.లు) ఉన్నారు. ఈ కార్యక్రమంలో డా.పూజిత, డా.స్వామి, డా.కిరణ్ సాగర్, మంగమ్మ, ఆచార్యులు, మాధవి, లలిత కుమారి, పల్లెదవాఖాన సిబ్బంది, ఎన్‌ఎమ్‌లు, ఆశాలు, తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం, కమలాపూర్:** మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో వరంగల్ అజర హాస్పటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 150 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అజర హాస్పటల్ పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, దానిలో భాగంగా దేశరాజుపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యురాలు సాయి పావణి తెలిపారు. తమ గ్రామంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అందించినందుకు గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్ అజర హాస్పటల్ వారికి, వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన గ్రామానికి చెందిన విష్ణుదాస్ సురేందర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు సాయి పావని, వినీల్, హేమగిరి, విష్ణుదాస్ సురేందర్ రావు, స్నేహ, దివ్య, చందు, గ్రామ సర్పంచ్ తో పాటు మాజీ ఎంపిటిసి శైలజ నాగేందర్, నాయకులు దాసరి రాములు, తుమికి తిరుపతి, రాజు, ఇజ్జిగిరి సంపత్, విష్ణుదాస్ గోపాల్ రావు, సురావు సదయ్య, రాజయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## డీసిసి అధ్యక్షురాలికి వంశీధర్ రెడ్డి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణను డీసీసీ వైస్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు సమిష్టిగా పని చేయాలని చర్చించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, జిల్లా కార్యదర్శులు బొల్లంపల్లి నాగేందర్, నాగరాజు, ప్రవీణ్‌తోపాటు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంటలను కాపాడేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో ప్రస్తుత వర్షాభావం ,తేమకొరత, పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటలను రక్షించేందుకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు తప్పని సరిగా పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి శివ ప్రసాద్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తున్నారని తెలిపారు. తేమ నిల్వ ఉండేలా పోలాల్లో కలుపు మొక్కలను తొలగించి మల్చింగ్ పద్ధతిని అమలు చేయాలని సూచించారు. వరి,మొక్కజొన్న, పత్తి తదివతర పంటల్లో ఎండిన గడ్డి పంట అవశేషాలను మొక్కల మద్య పరచడం ద్వారా నేలలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండటంతో పాటు నీటి ఆవిరీకరణ తగ్గుతుందని వివరించారు. అవకాశం ఉన్న రైతులు రక్షణాత్మక నీటిపారుదల ద్వారా తక్కువ మొత్తంలో నీటిని అందించి పంటలను ఎండబాకుండా కాపాడాలని తెలిపారు. అలాగే వరుసల మద్య నేలను పలుచగా దున్నే అంతరకృషి చేయడం ద్వారా నేల గట్టిపడకుండా ఉండి తేమ నిల్వ కు ఉపయోగపడుతుందని చెప్పారు. తేమ ఒత్తిడి కారణంగా పంటల ఎదుగుదలకు మందగించిన పరిస్థితులో వ్యవసాయ అధికారుల సూచన మేరకు 2 శాతం యూరియా ద్రావణం ,ఒక శాతం పోటాసియం నైట్రేట్ ద్రవాణాన్ని ఆకులపై పిచికారి చేయడం ద్వారా పంటలకు ఉపశమనం కలిగించవచ్చని సూచించారు. పొలాల్లో నీటిని వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు వ్యవసాయ కుంటలు, చెక్‌బండ్లు ,ఇతర నీటి నిల్వ వనరుల్లో నిల్వ చేసుకోవాలని రైతులకు సూచించారు. భవిష్యతులో అవసరమైనప్పుడు ఈ నీటిని పంటలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఉన్న తేమ కొరత పరిస్థిల్లో వరి సాగును కొత్తగా ప్రారంభించడం ,వరి నారును కొత్తగా నాటడం సాధ్యమైనంత వరకు నివారించాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు పరిస్థితులకు అనుగుణంగా జొన్న, సజ్జ, రాగులు, పెసలు,మినుములు, కంది, వేరుశనగ, వంటి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. అలాగే పశువులకు పచ్చిమేత కొరత ఏర్పడకుండా పంట అవశేశాలు, పచ్చిమేతను సంరక్షించి నిల్వ ఉంచాలని రైతులకు సూచించారు.

# స్టీల్ బ్యాంకు వినియోగంతో ప్రజలకు ఆరోగ్య రక్షణ

## పొన్నం సత్తయ్య యాదిలో నేటికి స్టీల్ బ్యాంకు ప్రారంబించి ఏడాది

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గంను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దె దృఢ సంకల్పంతో హుస్నాబాద్ మండలంతో పాటు నియోజకవర్గంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకుల ఏర్పాటుకు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు తండ్రి సత్యయ్య చారిటెబుల్‌ట్రస్టు యాదిలో హుస్నాబాద్ పట్టణంలో స్టీల్‌బ్యాంకులను ప్రారంబించి నేటికి ఏడాది కావస్తున్న సందర్భంగా శుక్రవారం మండల పరిదిలోని మాలపల్లె గ్రామంలో స్టీల్ బ్యాంకు వస్తువులను పంపిని కార్యక్రమను సర్పంచు వెన్న స్వర్ణలత రాజు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యాతిదిగా మండల పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు పాల్గొని మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు వారి తండ్రి యాదిలో నియోజకవర్గంలోని 173 గ్రామాల కు చెందిన 276 వి ఓ మహిళ సంఘాలకు 13 రకాల వస్తువులను మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు కుటుంబ సభ్యులు ఉచితంగా అందించారని అన్నారు. ప్రస్తుతం 7376 సంఘాలకు చెందిన 80వేల 633 మంది సభ్యులు ఈ స్టీల్ బ్యాంకు వస్తువులను వినియోగిస్తున్నరని తెలిపారు. ఈ లాంటి మంచి నిర్ణయం తీసుకుని నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తున్న మంత్రి కుటుంబ సభ్యులకు నియోజకవర్గ ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరు తమ సంపాదనలో ఏదో ఒక మంచి పని చేసి ప్రజల్లో స్థిరస్థాయిగా నిలిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజయ్య, వి ఓ సీ ఏ వెన్నశ్రీనివాస్, ఆధ్యక్షురాలు గొల్ల సుజాత, అంగన్‌వాడి టీచర్ జి సరోజన, వార్డు సభ్యులు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పరామర్శ



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు పెద్ద కూతురు పిఎన్‌డి ఫుడ్స్ డైరెక్టర్ కాట ప్రతిభ పది రోజుల క్రితం స్కూటీ నడుపుతూ ఆక్సిడెంట్ లో కాలు విరగడం వలన ఆపరేషన్ జరిగింది. శుక్రవారం వారి నివాసం గంపోనిగూడెంలో మంగపేట మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆక రాధా కృష్ణ పూజారి సురేందర్ ఎడ్ల నరేష్, బసరికాని హరికృష్ణ, కర్రి నాగేంద్రబాబు, చౌలం వెంకటేశ్వర్లు, సయ్యద్ హుస్సేన్, హైదయాతుళ్ళ చాద మల్లయ్య, మైప లాలయ్య, బోడ బొర్రయ్య, జంగం బాను, నాగార్జున ఎల్లయ్య, దాసరి బుజ్జి పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మీసాల ప్రకాష్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరం లోని 20వ డివిజన్ కాశిబుగ్గలో ప్రేమ్ హెల్పింగ్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ బ్యూటిషన్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, డాక్టర్ దామెర ఐజాక్, డాక్టర్ సంధ్యారాణి లీగల్, అడ్వొ జర్ మామిడాల రమేష్‌బాబు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రేమ హెల్పింగ్ ట్రస్టు ద్వారా జరుగుతున్న కార్యక్రమాల్లో ఎంతో మంది మహిళలు ఉచిత కుట్టు మిషన్ ఉచిత బ్యూటిషన్ నేర్చుకొని కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీని యర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జన్ను జీవన్, పోలేపాక సుధాకర్, సురేష్ బోనగిరి జేమ్స్, నర్సాగర్, రేపూడి భాస్కర్, పూసాల శ్రీనివాస్, ఒడిపల్లి సెబాస్టిన్, అనిల్, మార్క్ పి, జాన్సన, పసునూరి యాకోబ్, బస్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం గ్రామంలోని ప్రతి వీధిని ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని బుర్రకాయల గూడెం సర్పంచ్ తుమ్మల సంపత్ అన్నారు. శుక్రవారం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని వేరు వేరు డ్రమ్ములను ఉప యోగించి ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకో వాలని తెలిపారు. నీరు ఉన్న చోట దోమలు, ఈగలు వాలి ప్రజలు రోగాల బారినపడే అవ కాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తీగల రాజు, కారోబార్ తుమ్మల రమేష్, సిబ్బంది మేకల ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి



**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామ పంచాయతీల్లో రికా ర్డుల నిర్వహణతో పాటు హరితహారం, పల్లె ప్రకృతి వనాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి కే కల్పన సూచించారు. శుక్రవారం నెక్కొండ మండలంలోని అప్పలరావు పేట గ్రామ పంచాయతీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచా యతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డుల నిర్వహ ణను తనిఖీ చేశారు. నర్సరీ నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీ రికార్డులు క్రమబద్ధంగా ఉండ డంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేసి సంబంధిత సిబ్బందిని అభినందించారు. ఈ తనిఖీ కార్యక్ర మంలో మండల పంచాయతీ అధికారి ఎం శ్రీధర్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఊడుగుల అశోక్, ఉప సర్పంచ్ మాలి భిక్షం, పంచాయతీ కార్యదర్శి భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## రైతులు ఆరుతడి, కూరగాయల సాగు చేపట్టాలి

### గురిజాల వ్యవసాయ విస్తర్ణాధికారి మెండు అశోక్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రాష్ట్రంలో ఎల్‌నినో వర్షాభావ పరిస్థితుల కారణంగా వరికి బదులుగా ఆరుతడి, కూర గాయాల సాగుచేపట్టాలని గురిజాల వ్యవసాయ విస్తార్ణా ధికారి మెండు అశోక్ రైతులకు సూచించారు. నర్సంపేట మండలంలోని చిన్న గురజాల గ్రామంలో సర్పంచ్ రాగిరి కమలాకర్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా లడుతూ జూన్ చివరి వారంలో విత్తుకోవడానికి కంది, పెసర, మినుము, జొన్న, ఆముదం వంటి పంటలు అత్యంత అనుకూలమైనవి. ఈ పంటలు తక్కువ వర్షపా తాన్ని, నేలలోని తేమను సమర్థవంతంగా వాడుకుని మంచి దిగుబడినిస్తాయన్నారు. తెలంగాణ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, వర్షాభావంలో వేయదగిన పంటల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కందిఎల్‌ఆర్‌జి 41, పిఆర్‌జి158, ఆశా 150 180 రోజులువర్షాధారా నికి అద్భుతమైన ఎంపిక, నేలలో తేమను తట్టుకుంటుం దన్నారు. పత్తిలో అంతరపంటగా కూడా వేయవచ్చ న్నారు. పెసర ఎంజి613, ఎల్‌జిజి450, పూస వైశాఖి 65 75 రోజులుతక్కువ కాలపరిమితి గల పంట. వర్షాలు ఆలస్యమైనా వేసుకోవచ్చు. మినుము పియు 31, ఎల్.బి.జి752 70 80 రోజులువర్షాభావ పరిస్థి తుల్లో ఎర్ర నేలలు, నల్లరేగడి నేలల్లో సాగుకు అను కూలం. జొన్న,తెలంగాణ జొన్న1, సిఎస్‌హెచ్9, సిఎస్‌వి 27100 110 రోజులుకరువును తట్టుకునే శక్తి ఎక్కువ. ధాన్యంతో పాటు పశువులకు మేత (చొప్ప) కూడా లభి స్తుంది.ఆముదంపీసీ1, క్రాంతి, హరిత150 180 రోజు లువర్షం లేని సమయంలో కూడా వేర్లు భూమిలోకి లోతుగా వెళ్లి తేమను గ్రహిస్తాయి.రైతులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు: వర్షాలు ఆలస్యం అవుతున్నం దున, మొక్కజొన్న లేదా వరి వంటి నీరు ఎక్కువగా అవ సరమయ్యే పంటల స్థానంలో పైన పేర్కొన్న ప్రత్యా మ్నాయ పంటలను ఎంచుకోవడం మేలు విత్తనాలను విత్తే ముందు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవడం ద్వారా చీడపీడల నుంచి రక్షణ పొందవచ్చు.భూమిలో తేమ (పదను) ఉన్నప్పుడే విత్తుకోవాలి.మీ భూమి ఎర్ర నేలా లేదా నల్లరేగడి నేలా? అలాగే మీకు నీటి వసతి (బోరు లేదా బావి) ఏదైనా అందుబాటులో ఉందా? ఈ వివరాలు చెబితే, మీ ప్రాంతానికి సరిపోయే ఖచ్చితమైన విత్తన మోతాదులను సూచించారు.

## కెనాల్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కెనాల్ నీటిని విడుదల చేసి రైతు లను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలా రం గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ వద్ద వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్‌పి కెనా ల్‌లో నీళ్లను విడుదల చేసి, రైతులకు సాగునీరు అందిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోసలు పడుతున్నారని అన్నారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని అన్నారు. అనం తరం స్థానిక సబ్‌స్టేషన్‌కు వెళ్ళి రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్య క్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, లేతాకుల రంగారెడ్డి, గారె నర్సయ్య, గాదె రవీందర్ రెడ్డి, ఐత రామ్‌చందర్, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చిట్యాల వెంకన్న, చిన్నల లక్ష్మి నారాయణ, బొడ్డు రంగయ్య, సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, చందు రామ్, చిన్నల ఉప్పలయ్య, సంకినేని ఎల్లస్వామి, గబ్బేట యాకయ్య, చెడుపాక కుమార్, ఐత రవి, గుగులోత్ గౌస్, చందు లక్ష్మణ్, ఐత జంపి, గుగులోత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్ట ణంలోని సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ ల ఇల వేల్పు శ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు వేడుక లకు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈవేడుకలకు ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్‌లు హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘ కమిటీ సభ్యులు కుల బాంధవులు మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రా మానంద్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి అమ్మవారి చల్లని ఆశీస్సులు ముదిరాజ్ సంఘ కుల బాంధవుల కుటుంబ సభ్యులపై ఎల్లవేళల ఉండాలని కోరుకుంటున్నామన్నారు, నర్సం పేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డిని కలిసి సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘ బాధ్యులు పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణం చేపట్టా లని కోరగా తప్పక నిర్మాణం చేపడతానని శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారన్నారు. త్వర లోనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. గతంలో సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘానికి 10 లక్షల రూపాయలతో కమిటీ హాల్ నిర్మాణం తోపాటు పెద్దమ్మ తల్లి ఆలయంలో బోర్ వేయించడం వంటి అనేక అభివృద్ధి పనులను చేయించిన ఘనత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికే దక్కుతుందన్నారు. ముదిరాజ్ కుల బాంధవులను కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత తమపై ఉందని రానున్న రోజుల్లో ముదిరాజ్ సంఘానికి కావలసిన అభివృద్ధి పనులకు కృషి చేస్తామన్నారు. ఈకా ర్యక్రమంలో సరోజినీ దేవి రోడ్డు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలువుల వెంకటేశ్వర్లు, బొట్టు పెద్దమనిషి సొసైటీ డైరెక్టర్ కీసరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ములుకల వినోదసాంబయ్య, సీనియర్ నాయకుడు మాజీ ఎంపి టిసి కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవి, కాట రఘు, కీసరి రాంబాబు, కాట రాహుల్, కాట అఖిల్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, కీసరి భార్గవ్, ముది రాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇ కెవైసి పూర్తి చేయని వారికి స్మార్ట్ రేషన్ కార్డుల జారీ నిలిచే అవకాశం


**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ ప్రక్రియను అత్యవసరంగా పూర్తి చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, రేషన్ షాపుల డీలర్లు సూచించారు. పౌర సరఫరాల శాఖ మిషనర్ కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి(డీఎస్‌ఓ) సంబం ధిత రేషన్ డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల్లో ఉన్న యూనిట్లు, అలాగే పాత రేషన్ కార్డుల్లోని కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించి ఈ కేవైసి తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన వారి వివరాల ఆధారంగానే పాత కార్డుల్లోని పేర్ల తొలగింపు, కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల జారీ చేపట్టనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని రేషన్ దుకాణాన్ని సంప్రదించి ఈ కేవైసి పూర్తి చేసుకోవాలని వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. గడువు ముగిసే వరకు వేచి చూడకుండా ముందుగానే ప్రక్రియ పూర్తి చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని సూచించింది.

## 'సర్'పై అప్రమత్తంగా ఉండాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రత్యేక ఓటరు సవరణపై బిఆర్ఎస్ నాయకులు, బూత్ కన్వీనర్లు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలోని బిఆర్ఎస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సర్‌పై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఏ చిన్న తప్పు చేసిన ఓటు కోల్పోయి ప్రమాదం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్య దర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేం దర్ రాథోడ్, లేతకుల రంగారెడ్డి, ఐత రామ్‌చందర్, గారె నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్‌ను చెత్త కుప్పగా మార్చిన నిర్లక్ష్యం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ...నర్సంపేట ప్రధాన రహదారిపై వాట్టే వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ పరిసర ప్రాంతం క్రమంగా డంపింగ్ యార్డుగా మారుతోంది. పట్టణంలోని చికెన్, మటన్ సెంటర్లు, చేపల దుకాణాలు, హోటళ్ల నుండి వెలువడే వ్యర్థాలతో పాటు పండ్ల దుకాణాల్లో పాడైపోయిన పండ్లను చెక్‌డ్యామ్ నీటిలో, పరిసర ప్రాంతాల్లో నిర్లక్ష్యంగా పడేస్తుండడంతో అక్కడ తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. వ్యర్థాల కోసం ఊరకుక్కలు, కోతులు పెద్ద సంఖ్యలో గుంపులుగా చేరుతుండడంతో రహదా రిపై ప్రయాణించే వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెక్‌డ్యామ్ నీరు కలుషితమవడంతో పర్యావ రణానికి కూడా ముప్పు ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత ప్రధాన ప్రాంతంలో బహిరంగంగా వ్యర్థాలను పారబోస్తున్నా సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడంపై స్థాని కులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికా రులు, పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చెక్ డ్యామ్ పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతు న్నారు. వ్యర్థాలను అక్రమంగా పారబోస్తున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభి స్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజారోగ్యం, పర్యావ రణ పరిరక్షణ దృష్ట్యా చెక్‌డ్యామ్ పరిసరాలను తక్షణమే శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు అధికార లను కోరుతున్నారు.

